ప్రచురణార్థం

**20.03.2020**

కవిత - కరోన వైరసు కర్కశ వైరసు – ఉగాది ప్రత్యేక సంచిక కోసం

ప్రపంచాన్ని వణికిస్తున్న కరోన వైరస్ పై హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి కరోన వైరసు కర్కశ వైరసు – శీర్షికతో రాసిన కవితను ఈ లేఖతో జతపరచి పంపుతున్నాను.

ఉగాది పండుగ సందర్భంగా ప్రచురించే మీ (మా) దిన పత్రిక ప్రత్యేక సంచికలో ఈ కవితను ప్రచురించవల్సిందిగా కోరుతున్నాను.

భవదీయ

ప్రధాన పౌరసంబంధాల అధికారి

హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్

(సంక్షిప్త కవిత)

# కరోన వైరసు  కర్కశ వైరసు

-ఎస్వీఎస్ రెడ్డి

కరోన వైరసు కరోన వైరసు
కసాయి వైరసు కర్కశ వైరసు
భువనమంతటిని ముట్టడి చేసిన
కిరాత వైరసు కరోన వైరసు!

వూహానున[1] ప్రభవిస్తిమి
చైనా మా మాతృభూమి!
సగం కోసిన సర్పజాతుల,
పేగులు పీకిన శునకప్రేతల,
మొండెం ఖండిత మండూకాల,
కొనఊపిరితో విలవిలలాడే
వన్యజీవుల, దైన్య జీవుల
తడి బజార్ల[2] రుధిరపుమడుగులు
మా జన్మభూమియో; కర్మభూమియో !!

గబ్బిలాలతో నేస్తం జేస్తిమి
పేంగోలిన్ల[3] తొ ప్రేమ కలాపం
మనుష్యజాతితొ ముష్కర యుద్ధం!
స్టాకుమార్కెటుల పతనం చేస్తూ
ఆర్థికవృద్ధిని కట్టడి చేస్తూ
ఆసుపత్రులను నడ్డివిరిస్తూ
జైత్రయాత్రలతొ విజృంభిస్తాం
దేశదేశములు గజగజ వణుకును!!
ధరాధిపత్యము ఇకపై మాదే !!

మనుష్యులందరు ఒక్కటె మాకు
ముట్టడికర్హులు! మృత్యువుకర్హులు!!
గుండె నెత్తురులు పిండుకు తాగుతు
రక్కసి కోరల సత్తాచూపుతు
చిచ్చు రగుల్చుతు,  నిప్పు రగుల్చుతు
చితిని పేర్చుతాం మానవ జాతికి!

ఏం మానవా? మనీషీ!!
సర్వజ్ఞుడనని, సృష్టికి ప్రతిస్రష్టనని
విర్రవీగుతూ మిడిసిపడే ఓ అహంభావీ!!
అర్ధమయిందా ఇప్పటికైనా?
ఎటుపోయింది నీ అపర మేధోశక్తి??
మరఫిరంగులూ, యుద్ధవిమానాలూ,
మిసైల్ నౌకలు, జలాంతర్గాములు
చాలిక! చాలా చాలా చేసావ్!!
అణ్వస్త్రాలూ, జీవయుద్ధప్రణాళికలూ
జగతి జనాళికి శవపేటికలే !!

ప్రయోగశాలల పథకం మార్చుము
వైరస్ గ్రహమిది[4] వైరస్ జగమిది!
జీవావరణపు ప్రాంగణమందున
మైక్రోబులు మన భాగేదారులు
తప్పదు మనిషికి సహజీవనము
సూక్ష్మజీవులను కట్టడిచేసే
మచ్చికచేసే, మంచిగజేసే
వేక్సిన్లపై దృష్టినిపెట్టుము!
మందుల తయారి మనిషికి ముఖ్యం!
దీనికి తోడుగ జీవనశైలిలో
మార్పునుతెచ్చీ, చేవనుపెంచీ
ఆర్షధర్మపు ఆరోగ్యసూత్రములు
సకలసంస్కృతుల సదాచారములు
మిళితం చేసి ఔషధి చేస్తే
దేహమె రక్షణకవచం కాదా?
మానవ మనుగడ మంత్రం కాదా??
శ్రీశార్వరి ఉగాది కానుక కాదా???

1. చైనాలోని వూహాన్ నగరం
2. Wet Markets - జంతు మాంసము, చేపల బజార్లు 'వెట్ మార్కెట్లు'గా పిలవబడుతాయి. చైనాలో ఈ బజార్లు దిగజారి, సగం కోసిన జంతువుల రక్తంతో, ఇతర వ్యర్థాలతో అపరిశుభ్రంగా మారి, కరోనా వైరస్ వృద్ధికి దోహదపడ్డాయని శాస్త్రజ్ఞుల అభిప్రాయం.
3. గబ్బిలాల నుండి పేంగోలిన్ అనే జంతువుల ద్వారా ఈ వైరస్ మనిషిని చేరిందన్నది కొందరు శాస్త్రవేత్తల వాదం.
4. వైరస్‌లు అన్ని జీవ రాశులలోను, ఇతర జాగాల్లోను సర్వాంతర్యామిలుగా ఉంటాయని, వీటిని మిగిలిన ప్రాణికోటి నుండి విడదీయలేమని పరిశోధనలు నిరూపిస్తున్నాయి. అందుకే కొందరు శాస్త్రజ్ఞులు భూగోళాన్ని "VIRUS PLANET" అంటారు.

March 2020

# కరోనా వైరసు కర్కశ వైరసు

ఎన్వీఎస్ రెడ్డి, హైదరాబాద్
మెట్రో రైల్ లిమిటెడ్ ఎం.డి.



కరోనా వైరసు కరోనా వైరసు
కసాయి వైరసు కర్కశ వైరసు
భువనమంతటిని ముట్టడి చేసిన
కిరాత వైరసు కరోనా వైరసు!

వూహానున ప్రభవిస్తిమి
చైనా మా మాతృభూమి!
సగం కోసిన సర్పజాతుల,
పేగులు పీకిన శునకప్రేతల,
మొండెం ఖండిత మండూకాల,
కొనఊపిరితో విలవిలలాడే
వన్యజీవుల, దైన్య జీవుల
తడి బజార్ల రుధిరపుమడుగులు
మాజన్మభూమియో;
కర్మభూమియో!!

గబ్బిలాలతో నేస్తం జేస్తిమి
పేంగోలిన్లతో ప్రేమ కలాపం
మనుష్యజాతితో ముష్కర యుద్ధం!
స్టాకుమార్కెటుల పతనం చేస్తూ
ఆర్థికవృద్ధిని కట్టడి చేస్తూ
ఆసుపత్రులను నడ్డివిరిస్తూ
జైత్రయాత్రలతో విజృంభిస్తాం
దేశదేశములు గజగజ వణుకును!!
ధరాధిపత్యము ఇకపై మాదే !!

మనుష్యులందరు ఒక్కటే మాకు
ముట్టడికర్హులు! మృత్యువుకర్హులు!!
గుండె నెత్తురులు పిండుకు తాగుతు
రక్కసి కోరల సత్తాచూపుతు
చిచ్చు రగుల్చుతు, నిప్పు రగుల్చుతు
చితిని పేర్చుతాం మానవ జాతికి!
ఏం మానవా? మనీషీ!!
సర్వజ్ఞుడనని, సృష్టికి ప్రతిస్రష్టనని
విర్రవీగుతూ
మిడిసిపడే
ఓ
అహంభావీ!!
అర్థమయిందా ఇప్పటికైనా?
ఎటుపోయింది
నీ అపర మేధోశక్తి??
మరఫిరంగులూ,
యుద్ధవిమానాలూ,
మిసైల్ నౌకలు, జలాంతర్గాములు
చాలిక! చాలా చాలా చేసావ్!!
అణ్వాస్త్రాలూ,
జీవయుద్ధప్రణాళికలూ
జగతి జనాళికి శవపేటికలే !!

ప్రయోగశాలల పథకం మార్చుము
వైరస్ గ్రహమిది వైరస్ జగమిది!
జీవావరణపు ప్రాంగణమందున
మైక్రోబులు మన భాగేదారులు
తప్పదు మనిషికి సహజీవనము
సూక్ష్మజీవులను  కట్టడిచేసే
మచ్చికచేసే, మంచిగజేసే
వేక్సినపై దృష్టినిపెట్టుము!
మందుల తయారీ
మనిషికి ముఖ్యం!
దీనికి తోడుగ జీవనశైలిలో
మార్పునుతెచ్చీ, చేవనుపెంచీ
ఆర్షధర్మపు ఆరోగ్యసూత్రములు
సకలసంస్కృతుల సదాచారములు
మిళితం చేసి ఔషధి చేస్తే
దేహమే రక్షణ కవచం కాదా?
మానవ మనుగడ మంత్రం కాదా??
శ్రీశార్వరీ ఉగాది కానుక కాదా???